
# కొత్తచీర

శార్వరి




ఒకసారి మంత్రిపదవి వెలగబెట్టి మళ్ళీ ఎన్నికలలో త్తుగా ఓడిపోవడంకన్న, హెడ్ గుమాస్తాగా రిటైరువడం మేలంటాడు మణమ్మగారి మొగుడు. రఫ్ పి. డి. రావు. ఆయన సర్వీసులో న్నంతకాలం ఏనాడూ పత్రికలు చదివిన పాన పోలేదు. అప్పుడు ఆయనకి రిక ఉండేది కాదు. అసలు బయట పపంచం గురించి, మనుషులగురించి ట్టించుకున్నదీ లేదు. ఎటుగూడీ రిటైన తర్వాత రావుగారికి లోకాన్ని రించి ఆలోచించే తీరిక చిక్కింది. జూ పొద్దున్నే లేచి పేపరు మొదటి జీనుండి చివరి పేజీవరకు అక్షరం బీరుపోకుండా చదవడం ప్రాక్టీసు చేశాడు. దేశంలో ఓడిపోతున్న రాజకీయ నాయకులు, జీవితంలో ఓడిపోతున్న సాదా మానవులు ఆయనకు ఆసక్తి కలిగిస్తున్నారంటే ఆశ్చర్యం లేదు. తనూ ఒక విధంగా ఓడిపోయిన వ్యక్తి, పరాజితుడు. సర్వీసులో ఉండగా సంపాదించింది లేదు. రిటైరయ్యాక రమణమ్మగారి పోరు మరీ ఎక్కువైంది.

పత్రికలో మాట్రిమోనియల్ కాలమ్స్

చదివినపుడల్లా రావుగారికి తన కొక కూతురు పెళ్లి కావలసింది ఉన్నదని జ్ఞాపకం వస్తుంది.

''ఏమేవ్....ఇలారా,'' అంటూ రమణమ్మను పనికట్టుకు పిలిచి, పత్రికలో ''వధువు కావలెను'' అని ప్రకటించిన వివరాలు చదివి వినిపిస్తాడు. రమణమ్మకు ఒళ్లు మండుకువస్తుంది.

''ఇప్పుడే కళ్లు తెరుస్తున్నారా.... కొంపలో పెళ్లీడుకొచ్చిన కూతురుందని తెలిసివచ్చిందా'' అని ఎద్దే వాగేస్తుంది.

''ఏదీ చంటిదాన్ని పిలు. ..ఈ వరుడు నచ్చాడేమో కనుక్కుని ఓ లెటర్ రాసేస్తాను. కులం, గోత్రం, వయస్సు, చదువు అన్నీ సరిపోయాయి.''

''సర్లెండి. పిచ్చి తగ్గింది, రోకలి తలకు చుట్టమన్నాట్ట. వెనకటికి మీలాంటి పెద్దమనిషి. పేపరు సంబంధాలేమిటండీ ఖర్మ. శుభ్రంగా ఆ కృష్ణమూర్తిగారి సంబంధం ఏదో చూచిరాక. మొన్న రాంభూషణంగారొచ్చి, ఆ సంబంధమైతే చక్కగా ఉంటుందనీ, చంటిదానికి ఈడు, జోడు సరిపోతుందని చెప్పాడు. పైగా ఆ అబ్బాయికి కాలేజీ లెక్చరర్ పనిట. ఉన్న ఊళ్ళో పిల్లది కళ్ల ముందు ఉంటుంది.''

''అవునేవ్ మరచేపోయాను. బంగారంలాంటి సంబంధం....జ్ఞాపకం ....నీ కడుపు చల్లగా. నీ అమ్మ కడుపు చల్లగా.''

''చాల్లెండి సంబడం .... ఉండండి, అమ్మాయి లేచినట్లుంది ... వేణ్ణీళ్లు బాత్ రూంలో లేకపోతే కథాకళి నృత్యం చేస్తుంది'' అంటూ వెళ్ళిపోయింది రమణమ్మ.

పి. డి. రావుగారు ఇంకా పత్రిక పరనంలో ఉండగానే ''సచ్చు'' అనబడే సత్యవతి, కాఫీతో వచ్చింది రావుగారు కూతురుతో పాటే కాఫి తాగడం, రిటైరైనాక అలవాటు చేసుకున్నాడు. సత్యవతి కొత్తచీర కట్టుకుని ముస్తాబై వచ్చింది. ఆమెను చూడగానే''అమ్మాయి పెరిగిపోయింది'' అనుకున్నాడు.

''ఈచీర ఎప్పుడు కొన్నావమ్మా.... బావుంది'' అన్నారు,

''అవున్నాన్నా మీకు చూపించలేదు కదూ, క్రితం నెలలో కొన్నాను.''

పి. డి. రావుగారు రిటైరైనా, ఇంకా రైరవలేదు. ఎక్కడన్నా, ఏదన్నా పని దొరుకుతుందేమోనని ప్రయత్నిస్తున్నాడు ఇద్దరు కొడుకులుంటే పెద్దవాడు .హైదరాబాదు సెక్రటేరియట్ లోనూ, రెండో వాడు విశాఖ కాల్టెక్సులోనూ, పని చేస్తున్నారు. ఇద్దరూ రూపాయి డబ్బుల పంపరు. సత్యవతి బి.ఏ, పాసై ఊరికే కూర్చోవడం ఎందుకని, ఉద్యోగంలో చేరి నెలకు రెండు వందలు సంపాదిస్తోంది. ఆమె సంపాదన, తనకు వచ్చే పెన్షన్ కలిస్తేగాని, ముగ్గురి జీవిత సాఫీగా వెళ్ళడం లేదు,

సాయంత్రం తప్పకుండా కృష్ణమూర్తి
రింటికి వెళ్లాలి. సూర్యారావు పేటలో
ృడ ఇల్లు. ఒకసారి పంచాంగంచూచి
ు, నక్షత్రం చూచాడు. దివ్యంగా
ుది. ఆదివారం అయినా ఫరవా లేదు.
యంత్రం నాలుగింటికి వర్జ్యం ఉన్నది.
్యం రాకముందే వెళ్ళిపోతే సరి.

కృష్ణమూర్తిగార్ని గురించి, ఆయన
కుకును గురించి, ఆ అదృశ్యవరునితో
న్వతి చేయబోయే సంసారాన్నిగురించి
ు కంటూ, కాలం గడిపాడు. మధ్యా
్నం భోజనాలు కాగానే, ఓ ఫ్రెండ్
ుటికి వెడుతున్నానని సత్యవతి వెళ్లి
యింది.

రమణమ్మగారు చంటిదాని పెళ్లి
ుంచి కబుర్లు చెబుతుండగానే పి. డి.
వుగారికి కునుకుపట్టింది. ఆయనగారు
సరికి మూడైంది. రమణమ్మగారు
ర్తగారి జైత్రయాత్రకు ఏర్పాట్లు
ంది. టిఫిన్‌చేసి, కాఫీ సిద్ధంచేసింది.
టమే రావుగారు తలనొప్పి అంటూ
ారు.

ఆమాట అనగానే రమణమ్మ చూచిన
పుకు అంత తలనొప్పి ఎగిరి చక్కా
యింది. కాఫీ తాగి బయలుదేరాడు.
టర్‌కు వెళ్ళి రిక్షా ఎక్కగానే మళ్ళీ
నొప్పి పట్టుకుంది. లోపల రమణమ్మ
ణచేస్తూ బయలుదేరాడు.

ఆ వీధి, ఈ వీధి, ఆ సందు, ఈ
ు తిరిగి కృష్ణమూర్తిగారి ఇల్లు
పట్టుకునేసరికి నాలుగైంది. ఆయన వాకిలి
ముందు ఆగేసరికే వర్జ్యం ప్రవేశించ
పోతోంది. లోపలకు వెళ్ళడమా, మాన
డమా అని తటపటాయించాడు. ఏమైతే
అయింది అనుకుని లోపలకు వెళ్లాడు.
ఇల్లు పెద్దది. లోపల చిన్న తోటలాగా
ఉన్నది. రెండంతస్థుల మేడ ...ఎంతో
అందంగా ఉన్నది. ఇల్లు తీర్చిదిద్దిన
ట్లున్నది. సత్యవతి ఈ ఇంటి కోడలైతే
సుఖపడుతుంది అనుకున్నాడు.

పి డి. రావుగారు వరండాలో తచ్చాడు
తుండగా "ఎవరు కావాలండీ" అని ఓ
స్వరం వినిపించింది.


పదేళ్ళ అమ్మాయి, సిలోన్ రేడియో
గొంతునొక్కి బయటకు వచ్చింది.

"ఎస్. కృష్ణమూర్తిగారిల్లు ఇదేనా
పాపా?" అడిగాడు.

"అవునండి. లోపలకు రండి. తాత
గారు మేడపైన ఉన్నారు పిలుస్తాను"
అంటూ చెంగున వెళ్లిపోయింది.

రెండునిమిషాల్లో కృష్ణమూర్తిగారు
మేడ దిగివచ్చారు. ఆయన వయస్సు
అరవై ఉంటుంది. అయితేనేం బాగా
పండిపోయినట్లు కనిపిస్తారు. మనిషిలో
రీవి, రాజసం ఉన్నాయి. "డబ్బుంటే
సరి....నాకూ వెనక నాలుగు లకారా
లుంటే ఇంతకంటే రీవిగా ఉంటాను"
అనుకున్నాడు రావుగారు.

"అయ్యా! తమరే ననుకుంటాను
కృష్ణమూర్తిగారు .... నాపేరు రావుగారు




పి. డి. రావు అంటారు....''

''కూర్చోండి'' అని కృష్ణమూర్తి సోఫా చూపించి, తనూ కూర్చున్నాడు.

''మాది అసలు స్వస్థలం విజయనగరమండీ ....ఉద్యోగరీత్యా దేశం అంతా తిరిగి తిరిగి ఇక్కడే రిటైరై స్థిరపడ్డాను.''

''అలాగా. చాలా సంతోషం. ఇంతకీ మీరు ఏం పనిమీద వచ్చారో చెప్పారు కారు ?''

''మీ అబ్బాయి....అదే కాలేజీలో పని చేస్తున్నాడు....''

''ఎవరూ జయకృష్ణుడేనా . ఏం! ఏమైనా సీటు కావాలా.''

''అబ్బే. అదేం కాదండీ ... మా అమ్మాయి సత్యవతి, బి.ఏ. పాసైంది...''

''అంటే అర్థం అయ్యేట్లు చెప్పండి రావుగారూ ?''

''మీ సంబంధం చేయాలని.''

ఆయన పగలబడి నవ్వాడు. ఎంద
నవ్వుతున్నాడో పి. డి. రావుగారికి అ
గాక దేభ్యం మొహం వేశాడు.

''మా అబ్బాయి సంగతి మీ
చెప్పింది ఎవరండీ! విశేషంలాంటి వే
రికం ఉన్నది. నా చెల్లెలి కూతురే. ఎం.
చదువుతోంది. వచ్చే ఏడాది చేస్తాం.
సరస్వతి కాకుండా రంభ, ఊర్వశి
వచ్చినా మా జయ కన్నెత్తిచూడడు...

''అలాగా!....పోనీ ఒక్కసారి
సత్యవతిని చూస్తే.... అమ్మాయి అ
రసలాగుంటుంది'' రావుగారు బేరా
దిగాడు. నీళ్లు నములుతూ....

''ఎందుకండీ రావుగారు దం
చూపులు, నా ఎరికలో ఎవరైనా

ల్లయింటే అలాగే చెబుతాను'' అంటూ
. ఆల్బం తీసుకువచ్చి చూపించాడు.
అందులో జయకృష్ణ, సరస్వతి కలిసి
యించుకున్న ఫోటో చూపించి. వీళ్లద్ద
కీ మా సరూ పుట్టగానే పెళ్ళనుకున్నాం
ావుగారూ''

పి. డి. రావుగారికి నోట మాటరాలేదు.
'సరే లెండి. సెలవు ...మీకు చాలా శ్రమ
ఇచ్చాను'' అంటూ ఉసూరుమని బయట
ొచ్చాడు.

తలనొప్పి పూర్తిగా తగ్గిపోయింది.
క్కడనుండి రిక్షా దండుగ ఎందుకని.
ాలి నడకన బయలుదేరాడు. చీకటి
డుతున్నది.

వెనకటి రోజుల్లోనే బావుండేది. ఆడ
ల్లల పెళ్లిళ్ల త్వరగా అయేవి. ఇప్పుడో
దువులు వచ్చాక, పెళ్లిళ్ల కావడం
ష్టమై పోయింది. అనుకున్నాడు
్వగతంలో.

అక్కడనుండి బయలుదేరి సరాసరి
ృష్ణ ఒడ్డుకువచ్చాడు. కాస్త చల్లనిగాలి
ీచ్చకోవా లనిపించింది. నది ఎండి
ియి వుంది. దూరంగా నీటి పాయలలో
రేజ్ దీపాలు సాగుతున్నాయి. ఇసికలో
ఒకచోట కూర్చుని ఆలోచించ
గాడు.

చీకటి కావడాన మనుషుల రూపాలు
ిపించడం లేదుగానీ. తనకు అల్లంత
రంలో కూర్చున్న జంట కిలకిలలు
ువుగార్ని ఆకర్షించాయి. కొత్తగా
పెళ్ళయినవారో. ప్రేమికులో అయి
వుండాలి. ఆ అమ్మాయి వడిలో తలపెట్టి
అతను కబుర్లు చెబుతున్నాడు. మధ్య
మధ్యలో వారి శృంగారచేష్టలకు ఉలిక్కి-
పడుతున్నాడు రావు. నలభై ఏళ్ళ నాటి
పాతరోజులు, జ్ఞాపకం వస్తున్నాయి. ఆ
రోజుల్లో రమణమ్మ ఎంత అందంగా
వుండేది. ముద్దబంతిపువ్వులాగా వుండేది.

పావుగంట గడిచింది. ప్రేమికుల
జంట లేచింది. అతను ఆమె చేయి పట్టు
కుని లాగేడు. ఆమె లేచి అతనిమీద పడ్డది.
ఆమెను కౌగలించుకుని ముద్దు పెట్టు
కున్నాడు. మసగ వెలుగులో ఆ చర్యలు
అస్పష్టంగా కనిపించాయి. వారు బయలు
దేరారు. ఆ యువకుడు అగ్గిపుల్ల వెలి
గించి, సిగరెట్ కాల్చుకుంటూండగా
అటు చూచాడు రావు. ఆమె....ఆమె ...
ఆ కట్టుకున్న కొత్తచీర,

రావుగారిగుండెల్లో పోటు బయలు
దేరింది. ఆ అమ్మాయి సత్యవతి. అవును
సత్యవతే....అనుమానం లేదు. అయితే
అతను....ఎవరతను? ఆ మొహం
ఎక్కడో చూచినట్లే జ్ఞాపకం....

పళ్లు పటపట కొరికాడు. అవును
జ్ఞాపకం వచ్చింది.

''రంభ, ఊర్వశి దిగివచ్చినా కన్నెత్తి
చూడనివాడు, చూడలేని వాడు! ఔరా!''
అనుకున్నాడు పి. డి. రావుగారు. బరువుగా
అడుగులువేస్తూ బయలుదేరాడు.